4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక ఆమోదం

- 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన రుణ ప్రణాళికను ఆమోదించిన జిల్లా సమీక్ష కమిటీ
- రుణ ప్రణాళిక ప్రకారం లక్ష్యాలను చేరుకోవాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, పాల్గొన్న లీడ్ బ్యాంక్ మేనేజర్లు

వనపర్తి ప్రతినిధి జూన్ 13 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా అభివృద్ధికి 2024-25ఆర్థిక సంవత్సరానికిగాను రూ.4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక కమిటీ ద్వారా ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ నందలాల్ పవార్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన బ్యాంకర్ల జిల్లా స్థాయి సంప్రదింపులు, జిల్లా స్థాయి సమీక్షా ఉపాధ్యక్షుడు డా. జిచిన్నారెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆర్.లోక్‌నాథ్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన రుణ ప్రణాళికను కమిటీ ఆమోదించింది. గత సంవత్సరం 2368.04 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాన్ని సాధించగా ఈ సంవత్సరం మరో 1993.62కోట్లు అదనంగా కలిపి 4361.66 కోట్ల వార్షిక రుణప్రణాళిక లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఇందులో ప్రాధాన్యత రంగాలకు 3961.06 కోట్లు కేటాయించడం జరిగింది. వనపర్తి జిల్లా వ్యవసాయ రంగంపై అధికంగా ఆధారపడి ఉన్నందున వ్యవ సాయ రంగానికి అత్యం త ప్రాధాన్యతనిస్తూ 3454.95 కోట్లు అనగా 79.21 శాతం కేటాయించడం జరిగిందని తెలి పారు. ఇందులో పంట రుణాలకు 2461.02 కోట్లు, వ్యవ సాయ టర్మ్‌లోన్ కింద 571.80 కోట్లు, మౌలిక సదుపా యాల కల్పనలో 96.01 అనుబంధ కార్యకలాపాలకు రూ.321.12 కోట్లు కేటాయించగా ఇందులో విద్యా రుణాలు 22.95 కోట్లు, గృహ నిర్మాణాలకు రూ.112 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ బ్యాంకర్లు ఈ రుణప్రణాళిక ప్రకారంలక్ష్యాలను చేరుకో వాలని, జిల్లాలోమంచి వర్షాలకు కురుస్తున్నాయని, రైతులకు ఉదారంగా రుణాలు అందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. గ్రామీణ స్థాయిలో రైతులకు ఆర్థిక లావాదేవీలపై అవగాహన కల్పించేందుకు కృషి చేయా లని ఆదేశించారు. రైతులు పంట రుణాలు రెన్యువల్ చేసుకోలేక చాల నష్టపోతున్నారని అన్నారు. రైతు వేదికలను ఉపయో గించుకొని,వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకోవాల నిఫైనాన్షియల్ లిటరసీ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. క్రాప్‌లోన్ మంజూరు కొరకు గ్రామ గ్రామస్థాయిలో మేళా నిర్వహించాలని సూచించారు. దారి ద్యరేఖకు దిగువన ఉన్న బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు ఉదాహరంగా రుణాలు అందించి వారి ఆర్థిక స్వావలంబనకు నిబద్ధతతో కృషి చేయాలని సూచించారు.

జిల్లా అభివృద్ధిలో అన్ని బ్యాంకులు భాగస్వాములు కావాలి: ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జి చిన్నారెడ్డి

ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్య క్షుడు జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు బ్యాంకర్లు తమవంతు సహకారం అందించి జిల్లా అభివృద్ధిలో అన్ని బ్యాంకుల సమానంగా భాగస్వాములు కావాలని సూచించారు. గత రబీ సీజన్‌లో సాగునీటి లభ్యత సక్రమంగా లేకపోవడం చేత లక్ష్యం మేరకు పంటలు పండించలేకపోయామని, వానాకాలంలో రైతులకు బ్యాంకు ద్వారా పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం రైతు రుణ మాఫీకి త్వరలోనే క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయబోతుందని, రుణమాఫీ కాగానే బ్యాంకులకు రైతు రుణ బకాయిలు జమ అవుతాయాన్నారు జిల్లాలోని ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు రైతులను ప్రోత్సహించి అందుకు సరిపడ రుణాలు అందించాలని సూచించారు. మామిడిమాడలో బ్యాంకింగ్ సేవలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

పాల ఉత్పత్తి పెంచేందుకు రైతులకు రుణాలు అందించాలి: జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి

ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పాల ఉత్పత్తి పెంచేందుకు రైతులకు రుణాలు అందించాలని కోరారు. జిల్లాలో పాల ఉత్పత్తికి ఎన్నో అవకాశాలు ఉన్నా జిల్లా ప్రజల అవసరాలకు ఇతర రాష్ట్రాల నుండి తెప్పించుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. పాల డైరీని అభివృద్ధి చేసే విధంగా రైతులకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని సూచించారు.

గ్రామీణ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ఉదారంగా రుణాలు మంజూరు చేయాలి : స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి

ఈ సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ఉదారంగా రుణాలు మంజూరు చేయాలని, ఏమైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని బ్యాంకర్లను సూచించారు. పాల ఉత్పత్తి దారులతో సమావేశం నిర్వహించి వారికి ఉన్న ఇబ్బందులను తెలుసుకుని జిల్లాలోని పాడి పరిశ్రమ అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆహార శుద్ధి కేంద్రాలు ఏర్పాటుకు చేసేందుకు రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్ కన్వీనర్ గా వ్యవహరించగా ఆర్.బి.ఐనుండి ఎల్.డి.ఓ పల్లవి,నాబార్డ్ ఏ.జి.యం మనోహర్‌రెడ్డి, కే.వి.కే సైటిస్ట్ దాదాసాహెబ్ ఖోగారే, యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ శ్రీనివాస్ మూర్తి, ఎస్.బి.ఐ ఎ.జి.యం అన్ని బ్యాంకులకు మేనేజర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో రసాయన ఎరువులు

-పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి

కల్వకుర్తి, జూన్ 13 ప్రభాతవార్త: కల్వకుర్తి, ఊర్కొండ మండలాల్లో యాసంగి సీజన్‌లో 1386 మంది రైతుల నుంచి 97,038 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేశామని పీఎసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని పీఎసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు కావాల్సిన రసాయన ఎరువులు అందుబాటులో ఉన్నాయని వారన్నారు. 937 బస్తాలయూరియా అందుబాటులో ఉందని, యూరియా ధర రూ.266.5 నిర్ణయించిందన్నారు. రూ.1680తో 28.28.0 కాంప్లెక్స్ ఎరువులు 280 బస్తాలు ఉన్నాయని, 20.20.0.13 ఎరువులు రూ.1130ధరతో 560 బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు. బంగారంపై రుణాలు కావాల్సిన రైతులు పీఎసీఎస్ బ్యాంక్‌లో సంప్రదించాలన్నారు. కావాల్సిన రైతులకు లాకర్ సదుపాయం ఉంటుందన్నారు. కల్వకుర్తి పీఎసీఎస్ పరిధిలోని ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్యాం, డైరెక్టర్లు రామునాయక్, సీఈఓ వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గృహజ్యోతి పథకంలో జీరో బిల్లు రాని వారు ధరఖాస్తు చేసుకోవాలి

కల్వకుర్తిటౌన్, జూన్ 13 ప్రభాతవార్త: గృహ జ్యోతి పథకానికి అర్హత ఉన్న వారు మరోసారి ధరఖాస్తు చేసుకోవాలని కల్వకుర్తి విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెలలో గృహజ్యోతి పథకానికి సంబంధించి అనేకమంది లబ్దిదారులకు జీరో బిల్లులు రావడం జరిగిందని, కొంత మందికి 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించినప్పటికి వారికి జీరో బిల్లులు రాలేదని, అలాంటివారు వెంటనే ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మున్సిపాలిటికి చెందిన ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో, రూరల్ ఏరియాకు చెందిన ప్రజలు ఎంపీడీఓ కార్యాలయంలో ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, విద్యుత్ బిల్లుతో పాటు ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకున్న వివరాలను పొందుపరిచి మరోసారి ధరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే కల్వకుర్తి మండలంలో గృహజ్యోతి పథకాన్ని అమలు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రతి చేనుకు సాగునీరు అందిస్తాం
- ప్రకృతి సహకరించడంతోనే నీటి విడుదల
- దేవరకద్ర, మక్తల్ ఎమ్మెల్యేలు జిఎంఆర్, వాకిటి శ్రీహరి

ఉంద్యాల ఫేజ్ 1 నుంచి పంపింగ్ ద్వారా నీటి విడుదల

నీటిని పరిశీలిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యేలు

చిన్నచింతకుంట,జూన్ 13 ప్రభాతవార్త: రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందనిదేవరకద్ర,మక్తల్ ఎమ్మెల్యేలు జి.మధుసూదన్‌రెడ్డి,వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఉంద్యాల ఫేజ్ 1 నుంచి కోయిల్‌సాగర్‌కు సాగునీటిని జడ్పీ చైర్‌పర్సన్ స్వర్జసుధాకర్‌రెడ్డితో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తున్నారన్నారు. ప్రకృతి సహకరించడంతో ముందస్తుగా వర్షాలు కురవడంతో జూరాలకు వరద నీరు రాకతో ఉంద్యాల ఫేజ్ 1 నుంచి కాలువల ద్వారాపర్దీపూర్ రిజర్వాయర్‌తో పాటు కోయిల్‌సాగర్ ప్రాజెక్టును నింపి గొలుసుకట్టు కాలువల ద్వారా చెరువులు నింపి ప్రతి చేనుకు సాగునీరు అందిస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు, కాలువల ద్వారా సాగునీరు అందుతుందని గత ప్రభుత్వం జిల్లాలో ఎక్కడ కూడా ఒక్క ప్రాజెక్టు నిర్మించలేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రాజెక్టుల వద్ద పూలు చల్లారే తప్ప రైతులపై ప్రేమ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పున: ప్రారంభం రోజే విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందించామన్నారు. కాంటాక్ట్ పద్ధతిని మార్చి మహిళా సంఘాలకు విద్యార్థుల దుస్తులు తయారీ ఇవ్వడం ప్రభుత్వ చిత్తశుద్ధిని గుర్తించాలన్నారు. ఉంద్యాల ఫేజ్ 1లో ఒక పంపు ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ పంపు నుంచి 315 క్యూసెక్కుల నీటిని కాలువల ద్వారా కోయిల్‌సాగర్‌కు వదులుతున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి.రవినాయక్

మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 13 ప్రభాతవార్త: ప్రజలకు సంబంధించిన దరఖాస్తులు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వెబెక్స్ సమావేశం నిర్వహించి ధరణి పెండింగ్ దరఖాస్తులు, మీ సేవ, ప్రజావాణి, ఇసుక పెనాల్టీలు, డబుల్ బెడ్‌రూం గృహాల కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా పెండింగ్ దరఖాస్తులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లు, ఆర్డీఓలు, తహసిల్దార్‌లు అవసరమైతే ఎక్కువ సమయం కేటాయించి ముఖ్యంగా పాత దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే త్వరితంగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. దరఖాస్తులు తిరస్కారం చేయకుండా పరిశీలించి మెరిట్ ఆధారంగా పరిష్కరించాలని అన్నారు. తహసిల్దార్‌లు క్షేత్రస్థాయిలో సర్వే వెరిఫికేషన్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలనిఅన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు మండలాల వారిగా సమీక్షించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఇసుక పెనాల్టీలపై సూచనలు చేశారు. సమావేశంలో ఆర్డీఓ నవీన్, గనులు, భూగర్భ శాఖ ఏడి సంజయ్ తదితరులు ఉన్నారు.

కుట్టు మిషన్‌తో స్వయం ఉపాధి

జడ్చర్ల,జూన్ 13 ప్రభాతవార్త: బాదేపల్లి అంజలాద్రినగర్ ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యాలయంలో గురువారం జాతీయ కుట్టు మిషన్ దినోత్సవం నిర్వహించారు. కుట్టు మిషన్‌కు ప్రత్యేక పూజలు చేశారు. ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు మాట్లాడుతూ కుట్టు మిషన్‌తో కట్టుకున్న బట్ట వెనక దర్జీ నైపుణ్యం ఎంతో ఉందన్నారు. కుట్టు మిషన్ ద్వారా ఎందరో మహిళలు స్వయం ఉపాధి ఆర్థిక అభివృద్ధి మహిళా సాధికారత సాధించగలుగుతారు. ఎందరికో పేద కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధి, కుట్టు మిషన్ తోడ్పడుతుందని అన్నారు. కుటుంబ శిక్షణ శిబిరం మహిళలు సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, గోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

రైస్ మిల్లులను తనిఖీ చేసిన ఆర్డీఓ

కల్వకుర్తిరూరల్, జూన్ 13 ప్రభాతవార్త: కల్వకుర్తి-దేవరకొండ ప్రధాన రహదారి వద్ద తాండ్ర సమీపంలో ఉన్న లక్ష్మినరసింహా స్వామి మిల్లును గురువారం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనునాయక్, తహసీల్దార్ ఇబ్రహీంలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ వివరాలను పరిశీలించి ప్రభుత్వం సీఎంఆర్ క్రింద ప్రభుత్వం ఎంత ధాన్యం ఇచ్చింది, ఇచ్చిన ధాన్యం లెక్కలు, ప్రభుత్వానికి అందించాల్సిన బియ్యం లెక్కల వివరాల రికార్డులను పరిశీలించారు. సీఎంఆర్ క్రింద ప్రభుత్వానికి అందించాల్సిన బియ్యం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. బాకీ ఉన్న బియ్యాన్ని పూర్తి చేయాలని, నిబంధనల ప్రకారం మిల్లుల నిర్వహణ ఉండాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాలెంలో పగటిపూట చోరీలు

బిజినేపల్లి,జూన్ 13 ప్రభాతవార్త: పాలెం గ్రామంలో పగటిపూట చోరీలకు పాల్పడిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బి. జగన్మోహన్ ఇంటికి తాళంవేసి హైదరాబాద్ వెళ్లడంతో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు.బీరువాలో దాచిన20 వేల నగదుతో పాటురెండు తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపాడు. అదేవిధంగా గ్రామానికి చెందిన మాజీ సైనికుని ఇంట్లో కూడా దొంగలు చోరీకి యత్నించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

ప్రభుత్వ బడిలోనే మెరుగైన విద్య

- పిల్లలు ఉండాల్సింది బడిలో కాని పనిలో కాదు
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్
- అమ్మ ఆదర్శ నిధులపై ఆరా..
- విద్యార్థులను అభినందించిన కలెక్టర్

బాలుర పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్

ఉప్పునుంతల,జూన్ 13 ప్రభాతవార్త: ప్రభుత్వ బడుల్లో ఎక్కువ మంది పిల్లలను చేర్పించే విధంగా ఉపాధ్యాయులు చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక బాలుర పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలలో అధిక శాతం పిల్లలను చేర్పించాలని బడి ఈడు కలిగి బడి బయట ఉన్నపిల్లలను గుర్తించి వెంటనే పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. బడి ఈడు కలిగి బడి బయట ఉన్న పిల్లల తల్లి దండ్రుల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తుల పంపిణీ, నాణ్యమైన విద్యను అందిస్తామని పిల్లల తల్లిదండ్రులకు అర్థమయ్యే విధంగా వివరించాలని సూచించారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న వసతుల పట్ల అవగాహన కల్పిస్తూ ఉచిత నిర్బంధ విద్యనందించాలని సూచించారు. ప్రొ॥ జయశంకర్ బడిబాట కార్యక్రమం మండలంలో విజయవంతంగా జరిగే విధంగా చూడాలని మండలంలో అత్యధికంగా ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచాలని మండల విద్యాధికారి రామారావుకు కలెక్టర్ సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలకు వచ్చిన నిధులపై ఆరా తీవారు. ఉప్పునుంతల ఏ స్కూల్లో తాగునీటి సమస్య ఉందని ఆ పాఠశాల హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటివరకు తాగునీరు లేకుండా ఎలా నడుస్తుందని ప్రశ్నించారు. ప్రస్తుతం బోరు నుంచి తాగునీరు అందిస్తున్నామని తెలపడంతో లక్ష రూపాయలు కేటాయించడం జరుగుతుందని వాటితో విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్ తాగించాలని సూచించారు.ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో డివిజన్ టాపర్‌గా నిలిచిన సమీరాను కలెక్టర్ ప్రత్యేకంగా అభినం దించారు. ప్రాథమిక బాలుర పాఠశాలలో గత 6 సంవత్సరాల నుంచి 40 మంది గురుకులాల్లో సీట్లు సాధించినట్లు ఆ పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇదేవిధంగా విద్యాబోధన కొనసాగించాలని హెచ్ఎంకు సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్‌తో పాటు స్థానిక తహసిల్దార్ శ్రీకాంత్,ఇంఛార్జి ఎంపిడిఓ బాలచందర్‌సుజన్, మండల విద్యాధికారి రామారావు, జిల్లా గెజిటెడ్ హెచ్ఎంలో సంఘం అధ్యక్షుడు, ఉప్పునుంతలకాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీ నారాయణ, పంచాయతీ రాజ్ ఏఈ సందీప్‌రెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల నిధుల వినియోగంపై అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

విద్యా వ్యవస్థను పటిష్టపరుచుకుందాం..

- నిరుపేద విద్యార్థులకు సహకారం అందిద్దాం!
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ఉన్నత విద్య శాఖ అధికారుల సమావేశంలో పాల్గొన్న తూడిమేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి జూన్13 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో విద్యా వ్యవస్థను పటిష్టపరుచుకుందామని, జిల్లాలోని నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి ఉత్తమ విద్యాను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని కస్తూర్బా విద్యాలయాల ప్రత్యేక అధికారులకు,ఎస్టి,ఎస్సీ, మైనార్టీ, బిసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు జిల్లా విద్యాధికారిలతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కావలసిన నివేదికలను తయారు చేసి ఇవ్వాలని అధికారులకు ఆయన సూచించారు. పాఠశాలలో విద్యను అభ్యసించేందకు చాలా మంది విద్యార్థులు అభ్యర్థనలు తీసుకువస్తున్నారని అలాంటి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిధిలోని పాఠశాలలో కళాశాలలో వారికి విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పించాలని అందుకు సంబంధించిన అనుమతులు తాను తీసుకువస్తానని ఎమ్మెల్యే వారికి సూచించారు. ప్రతి ఒక్కరు నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో విద్యావ్యవస్థను ప్రతిష్టపరిచేందుకు సహాయ సహకారాలు అందించాలని ఆయన వారిని కోరారు.

హాజరైన విద్యశాఖ అధికారులు

యంత్రంలో లోపం కోట్లల్లో బిల్లులు!

కోట్లల్లో వచ్చిన విద్యుత్ బిల్లు

సరిచేసి ఇచ్చిన బిల్లులు

బిజినేపల్లి,జూన్ 13 ప్రభాతవార్త: విద్యుత్ బిల్లులు తీసే యంత్రంలో లోపంతో వినియోగదారులకు కోట్లల్లో బిల్లులు వచ్చి ఆందోళనకు గురైన సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామంలో రెండు రోజుల క్రితం విద్యుత్ వినియోగదారుల బిల్లులు తీయడంతో దాదాపు గ్రామానికి చెందిన 16 మందికి కోట్లల్లో బిల్లులు వచ్చాయి. కోట్లలో బిల్లు గుర్తించిన ఇద్దరు యువకులు వచ్చిన బిల్లులపై అధికారులను ప్రశ్నించారు. వెంటనే తేరుకున్న అధికారులు యంత్రం లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో బిల్లులు కోట్లల్లో వచ్చాయని తెలిపారు. తిరిగి సరిచేసిన అధికారులు వెంటనే వినియోగదారులకు సరైన బిల్లులను అందించారు. ఏది ఏమైనప్పటికి కోట్లల్లో బిల్లులు పొందిన వినియోగదారులు ఒకింత ఆందోళకు గురయ్యారు.

సొంత బట్టల షాపులో ఊరివేసుకొని యువకుడు మృతి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 13 ప్రభాతవార్త: తన సొంత బట్టల షాప్‌లోనే యువకుడు ఊరివేసుకొని మృతి చెందిన సంఘటన బుధవారం అర్ధరాత్రి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని బొందలపల్లి గ్రామానికి చెందిన అశోక్‌రెడ్డి (24) గత నాలుగు నెలల క్రిత నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగనూలు చౌరస్తా బ్యాడ్ బాయ్స్ అనే బట్టల షాప్‌ను ప్రారంభోత్సవం చేశాడు. ఆర్థిక పరిస్థితుల కారణంగా వ్యాపార లావాదేవీలు నష్టాలు రావడంతో అప్పుల బాధ తాళలేక సొంత బట్టల షాపులోనే మధ్యరాత్రి ఫ్యాన్‌కు ఊరివేసుకొని మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు గురువారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని క్రిందకు దింపి పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

దొంగతనం కేసులో నలుగురికి జైలు శిక్ష

కల్వకుర్తి, జూన్ 13 ప్రభాతవార్త: గత ఆరు నెలలుగా కల్వకుర్తి పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను కోర్టు జైలు శిక్ష విధించినట్లు కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి పేర్కొన్నారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. కల్వకుర్తి పట్టణం బాల్‌రాంనగర్‌కు చెందిన కొండపల్లి ఆంజనేయులు, కొండపల్లి స్వామి, సిరిగిరి శంకర్, కొండపల్లి శివప్రసాద్‌లునలుగురు కల్వకుర్తి పట్టణంలోవరుస దొంగతనాలకు పాల్పడ్డారన్నారు.కల్వకుర్తిలోని శ్రీవెంకటేశ్వరస్వామిఆలయంలో, హరిహర టౌన్‌షిప్‌లోనలుగురు వ్యక్తులుదొంగతనంకు పాల్పడ్డారు. కల్వకుర్తి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్‌కోర్టు న్యాయమూర్తి జడకావ్య

మోటర్ల మరమ్మత్తులకై ఎమ్మెల్యేకు వినతి

కొత్తకోట జూన్ 13 ప్రభాతవార్త: కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామ రైట్ కెనల్ లిఫ్ట్ రైతులు మోటర్ల మరమ్మత్తులకై దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని రైతులు కలిసి వినతి పత్రం అందజేశారు. గురు వారం ఎమ్మెల్యే స్వగృహంలో కనిమెట్ట, పాలెం, నిర్విన్ గ్రామాల రైతులు ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలిసి కనాయిపల్లి లిఫ్టు మోటర్లు రిపేర్లు మరమ్మ త్తులు, మెయింటెన్స్ గురించి ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ విషయంపై వెంటనే స్పందించినఎమ్మెల్యే జిఎంఆర్ సంబంధితఅధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించి ఈ ఖరీఫ్ సీజన్లో రైతులకు సాగునీరు అందే విధంగాచర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ గ్రామా ల నుండివచ్చిన రైతులు ఎమ్మెల్యే జిఎంఆర్‌కు కృతజ్ఞతలు ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో డైరెక్టర్ గుంత రమణ, గ్రామపార్టీ అధ్యక్షులుయాదగిరి, ప్రధాన కార్యదర్శి మందకన్న, సాయి ల్‌గౌడ్, కోటేశ్వర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, మధ్యలవెంకటయ్య, కృష్ణయ్యగౌడ్, మాజీ సర్పంచ్ బాలయ్య, మాజీ సర్పంచ్ బాలరాజు, నిర్విన్ రామకృష్ణ, ఆంజనేయులు, గట్టు యాదవ్, గోపాల్, ఆకుల శ్రీను, మొగలిన్న, రమేష్, బోయకురుమూర్తి, సింగం మాసులు, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం

వనపర్తి ప్రతినిధి జూన్ 13 ప్రభాతవార్త: జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్ ఆధ్వర్యంలో జిల్లా ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామచంద్ర రావు జిల్లా పరిధిలోని వీపనగండ్ల, పాన్‌గల్, కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన అందరూ ఏ.ఎన్.ఎం లకు , ఎం.ఎల్.హెచ్.పిలకు సూపర్వైజర్లకు డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అసంక్ర మిక వ్యాధుల స్క్రీనింగ్ గురించి రీ ఓరియంటెషన్ శిక్షణ ఇవ్వడం జరిగిం ది. ఇందులో జిల్లాలోని 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరి ఆరోగ్య సమాచారం సేకరించి వారి ఆబాకార్డ్ జనరేట్ చేసి వారిని స్క్రీనింగ్ చేసి హైపర్ టెన్షన్ డయాబెటిస్ క్యాన్సర్ కేసులను గుర్తించి వారికి ప్రతినెల ఫాలోఅప్ చేసి మందులు ఉచితంగా ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. ఈశిక్షణ కార్యక్రమానికి జిల్లాఎన్సీడీ ప్రోగ్రాంకోఆర్డినేటర్ శ్రీనివాస్ కొండ, అశోక్ జిల్లా ఎన్సిడి డాటా ఎంట్రీ ఆపరేటర్ సహకరించడం జరిగింది.

విద్యార్థులకు పుస్తకాలు,యూనిఫామ్ అందజేత

కొత్తకోట జూన్13 ప్రభాతవార్త: కొత్తకోట మండలం అప్పారాల గ్రామంలో హరిజన వాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కూల్ డ్రెస్సులు, పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతితులుగా జడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక మల్లేష్ హాజరయ్యారు. అనం తరంవిద్యార్థులకు పుస్తకాలుయూనిఫామ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు చదువు కొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, ఎంపీటీసీలు చిట్టెమ్మ కేశవులు, లక్ష్మీ గోవిందనాయుడు, వసంత రాజశేఖర్, సింగల్ విండోవైస్ చైర్మన్ వెంకటేష్, మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఎంపీటీసీ అనిత వీరేష్, ఉపాధ్యాయులు గోవింద్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, గాడిల ప్రశాంత్, నాగవర్ధన్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మమత తదితరులు పాల్గొన్నారు.

గద్వాల గంజ్ కమిషన్ మార్కెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

గద్వాల ప్రతినిధి జూన 13 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని గంజి వ్యవసాయ మార్కెట్ లో జరిగిన ది గద్వాల గంజ్ కమిషన్ మార్కెటన అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ బి.యస్. కేశవ్ హాజరయ్యారు. సంద ర్భంగా నూతన గంజి మార్కెటనఅసోసియేషన్ అధ్యక్షులు ఆర్. మహేశ్వ ర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బి.మల్లికార్జున కార్యవర్గ సభ్యులకు పూలమాలు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నరహరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి ఈశ్వర్, ఎల్లప్ప, రంజిత్, జయకృష్ణ, గణేష్, షాసా, క్రాంతి, దౌలన్న, రామకృష్ణ, వడ్డేకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సయ్యద్ బాషా ఖద్రీ దర్గాను దర్శించుకున్న జడ్పి చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత

గద్వాల ప్రతినిధి జూన్ 13 ప్రభాతవార్త: గద్వాల పట్టణంలోని సయ్యద్ పాషా ఖద్రీ దర్గాను జడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్య గురువారం దర్శిం చుకున్నారు. 22 వ వార్డ్ కౌన్సిలర్ నాగరాజు సయ్యద్ బాషా ఖద్రీ దర్గాలో కందురు చేసిన సందర్భంగా చైర్మన్ దర్గాను దర్శించుకున్నారు. జెడ్పిచైర్ పర్సన్, మున్సిపల్ చైర్మన్ బి ఎస్ కేశవ్ లు సయ్యద్ బాషా ఖద్రీ దర్గాను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూధన్ బాబు, కౌన్సిలర్లు నర హరిగౌడ్, మహేష్, టి.శ్రీరివాసులు, ఎల్లప్ప, నాగేంద్ర యాదవ్, డిటిడిసి నర్సంహులు, ఇసాక్, భాస్కర్ యాదవ్, కొటేష్, జనార్ధన్ రెడ్డి, తుమ్మల నర్సంహులు, రంజిత్ కుమార్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జయకృష్ణ, కొత్త గణేష్, హాస్పిటల్ శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్ గౌడ్, బిల్డర్ రామకృష్ణ, గార్లపాడు మల్లేష్, కుర్వ శ్రీనివాసులు, ఓటులోనిపల్లి పరుశ, ఇసుక పరుశ తదితరులు ఉన్నారు.

కార్మికులకు కూలీ రేట్లు పెంచాలి

మక్తల్, జూన్13 ప్రభాతవార్త: పెరుగుతున్న నిత్యావసర ధరలకను గుణంగా హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్ అన్నారు. గురువారం తెలంగాణ ప్రగతి శీల హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఐఎఫ్‌టియు ఆధ్వ ర్యంలో ఫర్టిలైజర్ అసోసియేషన్ మక్తల్ అధ్యక్షులు మోహన్‌రెడ్డికి వేతన డిమాండ్ నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్ మాట్లాడుతూ తేదీ 1.1.2022న చేసు కున్న వేతన ఒప్పందం తేది. 31.12.2023వరకు (2సంవత్సరాల)ముగిసింది. నాడు చేసుకున్న కూలీరేట్ల ఒప్పందం ప్రకారం నేడు జీవన పరిస్థితులను నెట్టుకురావడం చాలా కష్టతరంగా మారింది. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వైద్య ఖర్చులు భరించలేని స్థితి ఏర్పడింది. పిల్లల స్కూలుఫీజులు చెల్లించక అవమానాలకుమేము, మాపిల్లలు గురవుతు న్నాము. వచ్చిన వేతనంతో కనీస అవస రాలు తీర్చుకోవడం తీవ్రమైన సమస్యగా మారింది. కావున నూతన వేతనాలఒప్పందం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులులక్ష్మణ్, అయ్యప్ప, ఆనంద్, పాండు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పాసైన విద్యార్థులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

గద్వాల ప్రతినిధి జూన్13 ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాలకొ ఎడ్యుకేషన్ ఇంటర్ విద్యార్థులకు హెచ్సిఎల్, టెక్ బీ లో ఈనెల 14న శుక్రవారం రోజున సాఫ్ట్వేర్ రంగంలో డీపీవో పోస్టు కోరకు ఉద్యోగం మేళా నిర్వహించనున్నట్లు హెచ్ సి ఎల్ కో ఆర్డినేటర్ శివకుమార్ ఒక ప్రకటలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకో వాలని ఆయన తెలిపారు. గద్వాల జిల్లాలో హెచ్‌సిఎల్ టెక్ నిర్వహి స్తున్న టెక్ బీ ప్రోగ్రాము కోరకు సీఇసీ, హెచ్ఇసి, వోకేషనల్, గ్రూపు లతో 2024 లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈనెల 14న శుక్రవారం రోజున ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్, గద్వాల నందు మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించ నున్నట్లు శివకుమార్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలలో 2024 లో పూర్తి చేసుకున్న హెచ్ఇసి, సిఇసి, ఒకేషనల్ కోర్సులలో 70 % శాతం మార్కులు సాధించిన అర్హులైన అభ్యర్థులు తమపదో తరగతి పాస్ సర్టిఫికెట్ నకలు, ఇంటర్మీడియట్ పాస్ ఆన్లైన్ సర్టిఫికెట్‌నకలు, ఆధార్‌కార్డు నకలు, ఒక ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్‌తో డ్రైవ్, స్థలానికి ఒక సెట్ జిరాక్స్ కాఫీ తో హాజరు కావాలన్నారు.

పరిపాలనలో వృత్తి ధర్మం

- అచ్చంపేట ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు...
- సేవకుడిగా ప్రజల ముందుకు...
- ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజాపాలన...

ట్యూబెక్టమీ ఆపరేషన్‌కు వచ్చిన మహిళలు

అచ్చంపేట, జూన్ 13 ప్రభాతవార్త: అధికారం చేపట్టగానే ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి గద్దెనెక్కిన అహంకారంతో విర్రవి గుతున్న పాలకులు ఎంతో మంది కానీ. ఎన్నికల సమయంలో పేద ప్రజల ను గుండెల్లో పెట్టుకొని సేవలందిస్తూ మీ సేవకుడిగా మీతో కలిసి పనిచే స్తానని ఇచ్చిన హామీని నేరవేరుస్తూ ప్రజల మనిషిగా పేరొందుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చెరగని ముద్రను వేసుకుంటున్నారు. ప్రజల సమస్య లను పరిష్కరించమని పాలకుల వద్దకు వెళ్తే అప్పుడు చేస్తాం.. ఇప్పుడు చేస్తామని కాలం గడుపుతారే తప్ప సమస్యను పట్టించుకొని నేనున్నాననే భరోసాను కల్పించే నాయకుడు నేడు అచ్చంపేటకు దొరకడం అదృష్టమని నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నల్లమల్ల ప్రాంతం వెనుకబడిన ప్రాంతం కావడంతోఈ ప్రాంతంలో విద్య, వైద్యం, సదుపా యాలు అరకొరగా ఉండటం వల్ల పేద ప్రజల ఆరోగ్య బాగోగులు చూసుకో వడానికి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న 100 పడకల ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి తోడై నా ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యలను బాగు చేయడంలో తన వంతు భాగం పంచుకుంటానంటూ నల్లమల్ల ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యేగా పరిపాలన కొన సాగిస్తూ తాను ఎంచుకున్న వృత్తిని నిర్వరిస్తూ పేద ప్రజల ఆరోగ్య సమస్య లను పరిష్కరిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రికి తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవడానికి వచ్చిన రోగుల పరిస్థితి విషమించడంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పరిస్థితిలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేద ప్రజలకు వైద్య సేవలను అందించి ప్రాణాలు కాపాడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. గతం లో ప్రసవం కోసం వచ్చిన మహిళ పరిస్థితి విషమించడంతో తానే స్వయంగా ఆపరేషన్ చేసి తల్లి బిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చడంతో ఇలాంటి పాల కులు అచ్చంపేటకు కావాలని నియోజకవర్గ ప్రజలు పేర్కొంటున్నారు. నియో జకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ప్రజల ఆరోగ్య సమస్యలు, ఆపరేషన్లు చేయించుకోవడానికి ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే అవకాశం లేదని గమనించిన ఎమ్మెల్యే 100 పడకల ఆసుపత్రిలో క్యాంపులను నిర్వహించి వైద్య సిబ్బందితో పాటు ఆయన ఆపరేషన్లు చేస్తూ రోగులకు కావాల్సిన సదుపాయాలను కల్పిస్తూ ప్రజల మనిషిగా మన్ననలు పొందుతున్నారు. ఈ నెల 5,6 తేదీల్లో సర్జికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేసి వివిధ రకాల రోగాలకు సంబంధించి ఆపరేషన్లను నిర్వహించారు. గురువారం ట్యూబెక్టమీ క్యాంప్‌ను నిర్వహించి 200 మందికి ఆపరేషన్లు నిర్వహించారు. సర్జికల్ క్యాంప్‌లో 1200 మంది ధరఖాస్తు చేసుకున్నారు. వాటిలో మేజర్, మైనర్ ఆపరేషన్లగా విభజించి తేదీలను ప్రకటించి ఆపరేషన్లను కొనసాగిస్తున్నారు.

పేద ప్రజలను హక్కున చేర్చుకోవడమే నా లక్ష్యం: ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతూ వైద్యం చేయించుకోలేని ధీనస్థితిలో ఉండి ప్రాణాలు కోల్పోతున్న ఎంతో మందిని చూసి చలించానని, నా నియో జకవర్గంలో వైద్య సేవలందక ఏ ఒక్కరు కూడా ప్రాణాలు కోల్పోవాల్సిన అవసరం లేదని, తానే స్వయంగా వైద్య సేవలనందించి నా ప్రజల ప్రాణా లను కాపాడుకుంటానని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు. గురువారం ట్యూబెక్టమీ క్యాంప్‌లో 200 మందికి ఆపరేషన్లు నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. అచ్చంపేట ప్రజలు

ట్యూబెక్టమీ ఆపరేషన్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నేరవేరుస్తూ వారికి ఎల్లవేళలా అందు బాటులో ఉండి ప్రజా ప్రాలనలో ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలకు స్వయంగా వైద్య సేవలను అందించేందుకు ముందు వరుసలో ఉంటానని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ మౌళిక వసతులను కల్పి స్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాసుత్రుల్లో వైద్య సేవలను మెరుగు పరిచి కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా వైద్యం అందించి పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అచ్చంపేట నియోజకవ ర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రొత్సా హిస్తున్నారని ఆయన తెలిపారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ధర్నా

అమరచింత జూన్13 ప్రభాతవార్త: మున్సిపాలిటీలో నెలకొన్న సమస్య లను వెంటనే పరిష్కరించాలని సిపిఐ నాయకులు గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా నుద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు పట్టణ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మహిళల మరుగుదొడ్లు, వీధిలైట్లు ఇండ్ల పై ఉన్న 11కె వి విద్యుత్ లైన్ ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి వార్డులో సీసీ రోడ్ల నిర్మాణాలు ప్రతి వార్డులో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని నాలుగు ఐదు ఆరు ఏడు వార్డుల్లో మహిళ లకు మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కార్యాలయంలో సాధారణ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో మున్సి పాలిటీలోని సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. సమావేశంలో సమస్యల పరిష్కారానికి తగినంత బడ్జెట్ కేటాయించాలని వారు కమిషనర్ ను కోరారు. మూడో వార్డులో రింగిరెడ్డి కార్ఖానా నుండి మహిళా సంఘ భవనం వరకు దేశాయి మెమోరి యల్ స్కూల్ వరకు సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలన్నారు తాసిల్దార్ కార్యా లయం నుండి మాల వీధి వరకు పెద్ద చెరువు కాలువకు అండర్ డ్రైనేజీ నిర్మించాలన్నారు సమస్యల్ని అపరిస్కృతంగా ఉన్నందున వెంటనే పరిష్కా రించాలని డిమాండ్ చేశారు జిల్లా పరిషత్ హై స్కూల్ సాయి కాంప్లెక్స్ ముందు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలన్నారు. కొత్త బస్టాండ్ నుండి మస్తు

పురం క్రాస్ రోడ్ వరకు ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయాలన్నారు డివైడర్స్ నిర్మించిన దగ్గర రోడ్డు విస్తరణ చేసి రోడ్డుకు అడ్డంగా ఉన్న పాత పోలీసు తొలగించాలన్నారు. ఈ సమస్యల్ని ఈ సాధారణ సమావేశంలోనే పరి ష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపి ఆధ్వ ర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ నూరల్ మమ్మద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం నాయకులు రవీందర్ , మల్లేష్, కుతుబ్ నిస్సార్ శ్యాంసుందర్ ఇజ్రాయిల్ ఆనంద్ కుమార్ రసీదు రఘుతో పాటు పలువురు సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు నకీలీ విత్తనాలమ్మితే లైసెన్సులు రద్దు చేస్తాం

జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్

అమరచింత జూన్ 13 ప్రభాతవార్త: ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎరువుల దుకాణ యజమానులు నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్సులను రద్దు చేస్తా మని జిల్లా వ్యవసాయ అధికారి, చంద్రశేఖర్ హెచ్చరించారు. గురువారం అమరచింత మండలం పరిధిలోని ఈర్లదిన్నె గ్రామంలో వెంకటేశ్వర ట్రేడర్స్, చింతరెడ్డి పల్లె ఆంజనేయ ట్రేడర్స్ తో పాటు అమరచింత మున్సి పల్ కేంద్రంలోని సాయి సావిత్రి ట్రేడర్స్ ఎరువుల దుకాణాలను ఆకస్మి కంగా తనిఖీ నిర్వహించారు. అలాగే ఎరువుల దుకాణంలో బిల్లు బుక్స్, లైసెన్స్, రికార్డులు, షాపుల్లో ఉన్న స్టాకులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్లో రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేసేటప్పుడు ఎరువుల దుకాణ యజమానులతో రసీదు పొందాలని అలాగే షాప్ యజమానులు రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని ఆయన అన్నారు. అలాగే రైతులు కొనుగోలు చేసే రసీ దును జాగ్రత్తగా ఉంచుకోవాలిఒక వేళ రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు మొలకెత్తకుంటే షాప్ యజమానులపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని

ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్

ఆయన అన్నారు. రైతులు లైసెన్స్ పొందని ఎరువుల దుకాణంలో విత్తనా లను కొనుగోలు చేయరాదని లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మితే జిల్లా వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన ఆయా గ్రామాల రైతులకు సూచించారు. రైతులు జూన్ 20 తేది నుండి జూలై చివరి వరకు వరి నాట్లు వేసుకోవాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల వ్యవసాయ అధికారి, వినయ్ కుమార్, మండల ఏఈ ఓలు రాజేష్, మల్లేష్ పాల్గొన్నారు.

గిరిజన తండా గ్రామ పంచాయతీలో చౌకధర దుకాణం ఏర్పాటు చేయండి

● బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు నరేష్ నాయక్

మిడ్జిల్, జూన్ 13 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు నరేష్‌నాయక్ ఆధ్వర్యంలో గురువారం మిడ్జిల్ మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెవైఎం జిల్లా అధ్య క్షుడు పల్లె తిరుపతి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గిరిజనులకు గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ మిడ్జిల్ మండలంలో ఉన్నటువంటి తండా గ్రామ పంచాయతీలో చౌకధర దుకాణాలు ఏర్పాటు చేయకపోవడం వలన పాత గ్రామ పంచాయతీలో ప్రభుత్వం అందిస్తున్న చౌకధరదుకాణం రేషన్ సరుకులు తండావాసులు తీసుకోవాలంటే మహి ళలు, వృద్ధులు 3 నుంచి 6 కి.మీ. నడుచుకుంటూ పాత గ్రామ పంచా యతీలో తీసుకోవడం జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం తక్షణమే రేషన్ డీలర్లను గ్రామ పంచాయతీ ఏర్పాటుచేసి తండా వాసులకు రేషన్ డీలర్లను గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం తహసిల్దార్ రాజునాయక్‌కు అందజేశారు. తహసిల్దార్ రాజు

తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

నాయక్ మాట్లాడుతూ పై అధికారులతో చర్చించి నా వంతు కృషిగా ఏర్పా టు చేయడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నరెందర్ లక్పతి నాయక్, శ్రీనునాయక్, శంకర్‌నాయక్, హనుమంతు నాయక్, శ్రీకాంత్ నాయక్, రమేష్ నాయక్, చందునాయక్, అరవిందు, యాదయ్య, నవీన్ పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్లో రైతులకు బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వాలి

యూనియన్ బ్యాంక్ ఎదుట రైతు సంఘం ధర్నా

అమరచింత జూన్ 13 ప్రభాతవార్త: ఖరీఫ్ సీజన్లో రైతులకు బ్యాంక్ అధికారులు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం యూనియన్ బ్యాంకు ముందు ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి, బి. వెంకటేష్ మాట్లాడుతూ, ఖరీఫ్ పంటలకు సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్న బ్యాంక్ అధికారులు రైతులకు రుణాలు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. రైతులకు పెట్టుబడి లేక తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని తక్షణమే బ్యాంక్ అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమండ్ చేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ చేయడం లేదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు అలాగే

రైతులకు ఎకరాకు రైతు భరోసా 7000 ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభు త్వం ఇవ్వడం లేదని ఇప్పటికైనా రైతులకు ఖరీఫ్ సీజన్లో రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఆయన కోరారు. అనంతరం అమరచింత యూనియన్ బ్యాంక్ మేనేజర్‌కు నాయకులువినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో రాజు, మోహన్, నాగరాజ్, శివ, విష్ణు, శంకర్, వెంకటేష్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

15న అమరచింత మండల సర్వసభ్య సమావేశం

అమరచింత జూన్13 ప్రభాతవార్త: అమరచింత మండల సర్వసభ్య సమావేశం ఈనెల 15న ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశామని మండల ఎంపీడీఓ, శ్రీనివాసులు గురువారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మఖ్తల్ ఎమ్మె ల్యే, వాకిటి శ్రీహరి హాజరవుతున్నారని మండలానికి సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

దరఖాస్తులు చేసుకోండి

గద్వాల ప్రతినిధి జూన్ 13 ప్రభాతవార్త: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ - 2025 కోరకు తెలంగాణ రాష్ట్రగిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థలకు రెఇడెన్షియల్ విధానంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ్ అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థిల కుటుంబ వార్షికాదాయం రూ.3 లక్షలు మించరాదని, అభ్యర్థిలు వెబ్సైట్లో ఈనెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆబ్జెక్టివ్ టైప్ ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో ఉన్న గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్లో రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 6281766534 నెంబర్లో కార్యాలయ పని దినాలలో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

జిల్లాలో హస్త కళ కళాకారుల వివరాల సేకరణ

గద్వాల ప్రతినిధి జూన్ 13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభి వృద్ధి సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైర

విద్యార్థులకు పుస్తకాలు,యూనిఫామ్ అందజేత

విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బట్టలు పంపిణీ చేస్తున్న వై.రాజారెడ్డి

మల్దకల్ జూన్ 13 ప్రభాతవార్త: గురువారం మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పున: ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థులకు నోట్‌బుక్స్, బట్టల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్దకల్ ఎంపీపీ వై.రాజారెడ్డి పాల్గొని విద్యార్థులకు నోట్ బుక్స్, నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల కష్టాన్ని, వారి ఆశయాలను గుర్తించి కష్టపడి చదివి వారి కళలను నెరవేర్చేందుకు ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలన్నారు. చదువు ద్వారానే పేద బ్రతుకుల జీవితాలు మారుతాయని అన్నారు. విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వృదాచేయకుండా, చెడు అలవాట్లకు బానిస కాకుండా తమ జీవితాలను రూపుదిద్దుకునేందుకు పాఠశాల ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠాలను పాటంగా బోధించకుండా విద్యార్థుల జీవితాలకు ఉపయోగపడేలా బోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.మహేష్, టీ.నర్సింహులు, ఎన్.విజయ్, భాస్కర్ , బి.శ్రీనివాసులు,బి.వెంకటయ్య,సాయన్న,భరత్‌కుమార్, మస్తాన్, భాగ్యలక్ష్మి, రత్నమాల అష్టేశ దేవి, విద్యార్థి విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను కలిసి శుభాకాంక్షలు తెలిపిన రామునాయక్

తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

కోయిల్‌కొండ, జూన్ 13 ప్రభాతవార్త: పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించి పదవి ప్రమాణ స్వీకారోత్సవం చేసిన తీర్మార్ మల్లన్నను మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకుడు, జిల్లా గిరిజన ఆదివాసి ఉపాధ్యక్షులు కేశవాపూర్ ఎం. రామునాయక్ గురువారం కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారోత్సవం చేసిన సందర్భంగా ఆయన తీన్మార్ మల్లన్నను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజల పక్షాన నిలబడి మాట్లాడే నాయకుడు తీన్మార్ మల్లన్న అని ఆయన రాజకీయ రంగంలో మరింత ముందుకు దూసుకుపోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎవరిని ఇబ్బందులు పెట్టిన ధైర్యంగా పోరాటం చేసి ముందుకు నడిచిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అన్నారు. కార్యక్రమంలో పారుపల్లి శేఖర్, చందాపూర్ కృష్ణ, మహబూబ్‌నగర్ సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఉప్పునుంతల హైస్కూల్ ఉపాధ్యాయులు

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు వి. హనుమంతురెడ్డి, కె. లక్ష్మారావు

ఉప్పునుంతల,జూన్13 ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న వి. హనుమంతురెడ్డి, కె.లక్ష్మారావు పదోన్నతి పొందారు. వి.హనుమంతురెడ్డి రాజస్వ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొంది అమ్రాబాద్ మండల కేంద్రంలో ఉన్న ఉర్దూ మీడియంకు కె. లక్ష్మారావు, రాజస్వ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొంది అమ్రాబాద్ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికలఉన్నత పాఠశాల హెచ్ఎంగా పదోన్నతిపై వెళ్తున్నారు. సుదీర్ఘ కాలపు పాటు మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తూ ఎంతోమంది విద్యార్థులకు ఉన్నత మైన విద్యనందించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పదోన్నతిపై వెళ్తుండ డంతో పలువురు వారిని ప్రత్యేకంగా అభినందించారు.

హరితహారం మొక్కలు లేకుండా ధ్వంసం

మొల్లర, పెద్దాపురం వెళ్లే మార్గంలో కానరాని హరితహారం మొక్కలు

ఉప్పునుంతల,జూన్13 ప్రభాతవార్త: గత ప్రభుత్వం హయాంలో గ్రామాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో భాగంగా భారీ ఎత్తున రోడ్డు మార్గం గుండా మొక్కలు నాటారు. మొక్కలు నాటిన వాటి పట్ల సంబంధిత అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించడంతో ఇటీవల కురిసిన వర్షాలకు రైతులు మొక్కలను లెక్క చేయకుండా రోడ్డు సైడ్ ధ్వంసం చేస్తూ వస్తున్నారు. ఈ తతంగం మొల్గర నుంచి పెద్దాపూర్ మార్గం గుండా వెళ్లేదారిలో ఒక్క మొక్క లేకుండా రైతులు ధ్వంసం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకుని హరితహారం కింద నాటిన మొక్కలను ధ్వంసం చేస్తున్న రైతుల పట్ల చర్యలు తీసుకుంటూ పర్యవేక్షణ లోపించకుండా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా బిటి రోడ్డుకు ఇరు వైపులారోడ్డు అంచుకు దున్నడంతోఅచ్చంపేట నుంచి ఉప్పునుంతల, మొల్గర, పెద్దాపూర్, లక్ష్మాపూర్, మామిళ్లపల్లి మీదుగా తెల్కపల్లి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రవిందర్‌రావు అన్నారు. మొల్గర నుంచి పెద్దాపూర్ వెళ్లే మార్గంలో రోడ్డుఅంచుకుదున్నడంతో హరితహారంకింద నాటిన మొక్కలు కనిపించకుండా పోయాయి.జాతీయ గ్రామీణఉపాధి హామీపథకంలో నాటినమొక్కలు రైతులతో మాట్లాడిరోడ్డు మార్గంగుండా మొక్కలు నాటే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని,రాకపోకలకుఅంతరాయం లేకుండా చేయాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబాలకు అండగా సీఎం సహాయ నిధి

కొత్తకోట జూన్13 ప్రభాతవార్త: బాధిత కుటుంబాలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన జె.శ్యామ్ హైద్రాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం కోసం సీఎం సహాయ నిధి ద్వారా 90,000 రూపాయల ఎల్ఓసి ని దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎవరైనా ఆపదలో ఉంటె వారికి సీఎం సహాయ నిధి ద్వారా సాయం అందుతుందని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా ఎవరికి ఏం జరిగిన సీఎం సహాయ నిధి అందుబాటులో ఉందని మీ సమస్యను నా దృష్టికి తీసుకువస్తే మీకు తప్పకుండ న్యాయం చేస్తానని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెపాగు ప్రశాంత్, జిల్లా కార్యదర్శులు బోయేజ్, కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులుమేస్త్రి శ్రీను,సుభాస్,నంద వెంకటేష్,శ్యాం పాల్గొన్నారు.

దయాకర్‌రెడ్డి చేసిన అభివృద్ధి కొనసాగించాలి

● దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్‌రెడ్డి

ఆత్మకూరులో దయాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆత్మకూర్ జూన్13 ప్రభాతవార్త: మఖ్తల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే దివంగత నాయకులు కొత్తకోట దయాకర్ రెడ్డి చేసిన అభివృద్ధిని కొనసాగించాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి అన్నారు గురువారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో దయాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలు నిర్వహించారు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో దయాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గంలో ప్రతి చేనుకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతోనే ఆనాడు అమరచింత ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారని అదే స్ఫూర్తితో ప్రస్తుత పాలకులు కూడా అభివృద్ధిని కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని అందుకు తాము సంపూర్ణ సహకారం అందించినట్లుగా పేర్కొన్నారు ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి నేతృత్వంలో ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు గాలింపు శ్రీనివాసులు నేతృత్వంలో దయాకర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అనంతరం ఆత్మకూరులోని ప్రభుత్వాసుపత్రిలో రోగులకుపాలు బ్రెడ్లు పంపిణీ చేవారు పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో దయాకర్ రెడ్డి వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు తులసిరాజు యాదవ్,పరమేష్, లక్ష్మీకాంత్ రెడ్డి, రామాలక్ష్మారెడ్డి ,కార్తీక్ రెడ్డి,జగదభిరాంరెడ్డి,తిరుపతయ్యగౌడ్ ఎన్.టి.డి శ్రీనివాసులు, పిన్నంచర్ల వెంకటేష్,కొత్తూరు వెంకటేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత కొత్తకోట దయాకర్‌రెడ్డికి ఘన నివాళి

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ జడ్పీ చైర్మన్ సీతా దయాకర్‌రెడ్డి

అమరచింత జూన్13 ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే, కొత్తకోట దయాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం అమరచింత మండల కేంద్రంలోని కాంగ్రెస్, టిడిపి, కొత్తకోట దయాకర్ రెడ్డి అభిమానులు ఆధ్వర్యంలో బస్టాండులో మాజీ ఎమ్మెల్యే, కొత్తకోట దయాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళి అర్పించారు. అనంతరం డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రి, ప్రైవేట్ హాస్పిటల్లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ కొత్తకోట దయాకర్ రెడ్డి, మఖ్తల్ నియోజకవర్గంలో రైతులకు లిఫ్ట్ ఇరిగేషన్లు ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు ఇచ్చిన అభివృద్ధి ప్రదాతగా రైతులకు ఆదర్శంగా నిలిచారని ఆమె ఆయన చేసిన సేవలను కొనియాడారు. కొత్తకోట దయాకర్ రెడ్డి ఆశయ సాధనకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కొత్తకోట గాయత్రి అభిమానులు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కొత్తకోట దయాకర్ రెడ్డి అభిమానులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్య చేతనే ఉజ్వల భవిష్యత్

●మున్సిపల్ చైర్ పర్సన్ పాగాకు సుకెసిని

విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేస్తున్న నాయకులు

కొత్తకోట జూన్13 ప్రభాతవార్త: విద్య చేతనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకొని గొప్పవారుగా ఎదగాలని కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ సుకెసిని విశ్వేశ్వర్ అన్నారు. గురువారం ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో నూతన విద్యా సంవత్సర ప్రారంభన ఏర్పాటు చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ పంపిణీ కార్యక్రమానికి జడ్పీ వైస్ వామన్ గౌడ్, ఎంపీపీ గుంత మౌనికతో కలిసి ముఖ్యతితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న వినియోగించుకొని గొప్ప వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలనీ కోరారు. ప్రభుత్వ పాఠశాలలోనే చదివిన విద్యార్థులే ఈ రోజు గొప్ప అధికారులుగా, రాజకీయ నాయకులుగా ఎదిగి ప్రజలకు సేవ చేస్తున్నారని విద్యార్థులు కూడా ఆ వైపుకు కృషి చేయాలని సూచించారు. తను చదివిన పాఠశాల పూర్వ విద్యార్థిగా పాఠశాలలో అన్ని సదుపాయాలు కల్పించడానికి తను చదివిన పాఠశాల పూర్వ విద్యార్థిగా పాఠశాలలో అన్ని సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తానని మాజీ జెడ్పిటీసీ విశ్వేశ్వర్ అన్నారు. అంకిత భావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయ బృందం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతూ పాఠశాల ఉత్తమ ఫలితాలను సాధించడానికి కృషి చేస్తామని పాఠశాల ప్రధానోధ్యాయులు వివేకానంద తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికకౌన్సిలర్లు నారాయణమ్మ, తిరుపతయ్య, ప్రశాంత్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు వసీమ్, ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ప్రవీణ్‌రెడ్డి, కేశవాచారి, సత్యనారాయణ, రమేష్, పద్మావతి విజయలక్ష్మి ,శైలజ, సుమ,వెంకటేష్,రామేశ్వరివిద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలి

మండల విద్యాధికారికి వినతి పత్రం సమర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆత్మకూర్ జూన్ 13 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని భారత విద్యార్థి సమాఖ్య వనపర్తి జిల్లా అధ్యక్షులు కే రాఘవ డిమాండ్ చేశారు ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాల యజమానులు ఇస్టారాజ్యంగా పుస్తకాలు దుస్తులు తదితర వాటి పేర్లు చెప్పి పెద్ద ఎత్తున వేలకు వేలు దండుకుంటున్నారని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు మఖ్తల్ నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలల్లో కూడా యాజమాన్లు ఇస్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలను యదేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులనియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేవపెట్టినటువంటి జీఓ నెంబర్ ఒకటిని అమలు చేసే బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఎప్పటికప్పుడు ప్రైవేట్ పాఠశాలల యాజమానులపై నియంత్రణ కొనసాగించేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞాన విజ్ఞప్తి చేశారు ప్రైవేట్ పాఠశాలల్లో కొనసాగుతున్న ఫీజుల దోపిడిని అరికట్టాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు సంఘం దృష్టికి తేవడంతో గురువారం రోజుఆత్మకూరు ఎంఈఓను కలిసి ఎనిమిది పత్రం పుట్టించినట్లుగా ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు చేపట్టాలని లేని పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా ఆయన హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్ ప్రణయ్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు

వెల్దండ, జూన్13 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో వెల్దండ మండలం చెర్కూర్, బర్కత్‌పల్లి గ్రామాలకు చెందిన మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. గ్రామాలాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సీఎంను కోరారు. సీఎంను కలిసిన వారిలో మాజీ ఉప సర్పంచ్ నర్సింహ్మ, శ్రీనివాస్‌రెడ్డి, అలీల్ తదితరులు ఉన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి వర్ధంతి

మక్తల్,జూన్13 ప్రభాతవార్త: మక్తల్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన అభిమానులు గురువారం మక్తల్ పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు కొత్తకోటసిద్ధార్థరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రవిందర్, భూత్పూర్‌విష్ణువర్ధన్‌రెడ్డి,సంగంబండ సిద్ధార్థరెడ్డి,రాకేష్, నరెందర్‌రెడ్డి, సురెందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, అచ్యుతరెడ్డి, ఖాజా పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ, జూన్13 ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన బైక్ మెకానిక్ నార్లకంటి పాండు మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు బైక్ మెకానిక్ అసోసియేషన్ తరుపున రూ.12వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులు డి.యాదయ్యగౌడ్,రస్కే గణేష్ ముదిరాజ్, దేవేందర్‌రెడ్డి, మహేష్ యాదవ్, సురేష్, మహేష్‌గౌడ్, రవిగౌడ్ తదితరులు ఉన్నారు.

ఎస్ఎల్వి ప్యూర్ ఫ్యూల్, భారత్ పెట్రోలియం బంకును (బీపిసిఎల్) ప్రారంభించిన జడ్పీచైర్మన్

గద్వాల ప్రతినిధి జూన్ 13 ప్రభాతవార్త: గద్వాల నుండి అయిజకు వెళ్లే రహదారిలో రింగ్ రోడ్డు వద్ద ఉన్న ఎస్ఎల్వి ప్యూర్ ఫ్యూల్ భారత్ పెట్రోలియం బంకును గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన పెట్రోల్, డీజిల్ ను రైతులకు, వాహనదారులకు పరఫరా చేయాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో ధరూర్ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం కన్వీనర్ మోహన్ రావు, మాజీ సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూడురు అచ్చన గౌడ్, ఎస్ఎల్వి ప్యూర్ ఫ్యూల్స్ భారత్ పెట్రోలియం బంకు నూతన యాజమాన్యం, నిర్వాభహకుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమరవాయి కృష్ణా రెడ్డి, రాయకృష్ణ, శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఎమ్మార్వో రాఘవేందర్, కాపుల కుంట సుధాకర్, సీసల వెంకట్‌రెడ్డి, రైతులు, వాహనాదాలు,మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, కౌన్సిలర్‌లు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న బ్యాంక్ మేనేజర్‌కు ఘన సన్మానం

వెల్దండ, జూన్ 13 ప్రభాతవార్త: ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్‌గా విధులు నిర్వర్తించిన బాణావత్ రాములు ఇటీవల మున్ననూర్ ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్‌గా బదిలీ అయ్యారు. ఇటీవల ఆయన స్థానంలో దేవేందర్ పవర్ ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టారు. గురువారం బదిలీ అయిన బ్యాంక్ మేనేజర్ బాణావత్ రాములును కొత్త బ్యాంక్ మేనేజర్ దేవేందర్ పవర్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వేదావతి, మనోజ్, శీరిష, భాస్కర్, భిక్షపతి, హుస్సేన్, ప్రవీణ్‌రెడ్డి, రవితో పాటు తదితరులు ఉన్నారు.

బదిలీపై వెళ్తున్న బ్యాంక్ మేనేజర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రైతుల కళ్లల్లో ఆనందం చూడాలి

మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ రూరల్,జూన్ 13 ప్రభాతవార్త : మక్తల్ నియోజకవర్గం చిన్న గోప్లాపూర్ పంప్ హౌస్ నుంచి భూత్పూర్, సంగంబండ రిజర్వాయర్లకు నీటిని పంపింగ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వాకిటిశ్రీహరి ప్రారంభించారు. జూరాలకు వరద పోటీ ఎత్తడంతో కృష్ణానది జలాలు జూరాల డ్యాముని చేరాయి.తద్వారా వచ్చిన నీరు వృధా కాకుండా వెంటనే సంగంబండ రిజర్వాయర్, భూత్పూర్ రిజర్వాయర్లను నింపి రైతులకు పంటలు పండించడానికి వరినార్లు వేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అందరికి రుణమాఫీ వర్తించేలా చూడాలి

రుద్రసముద్రం రామలింగం

మక్తల్ రూరల్,జూన్13 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న రైతులందరికి పంట రుణమాఫీ గతంలో రాజశేఖర్‌రెడ్డి కెసిఆర్ ప్రభుత్వం చేసిన విధంగానే రైతులందరికి రుణమాఫీ వర్తింజేసే విధంగా ఈ రాష్ట్రంలో ఉన్న పేద,మధ్య తరగతి కుటుంబాల్లో ఉన్న రైతులందరికీ రుణమాఫీ వెంటనే చేయాలని రామలింగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆంక్షలు పెట్టాలని చూస్తే రైతుల రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడే నిలదీసే కార్యక్రమం చేయకూడదా అని ఆయన హెచ్చరించారు. పేద రైతులందరికి రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు ఎంతమందికైతే బ్యాంకులద్వారా లెక్కలు తీసుకొని రైతు రుణమాఫీ చేస్తామని చెప్పారు. అంత మందికి రుణమాఫీ చేయాల్సిందేననివారన్నారు. ఇప్పుడు కొత్తగా గవర్నమెంట్ పన్నులు కట్టేవాళ్లు ఇన్‌కం టాక్స్ కట్టేవాళ్లకు రుణమాఫీ వర్తించదనిమెలిక పెట్టడం వారి ప్రభుత్వానికి మంచిది కాదని అన్నారు. ఏదైతే రాష్ట్రంలో ఉన్న రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో అధికార పార్టీని సంస్థల ఎన్నికల్లో మరో గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు.

రైతు పక్షపాతి ప్రధాని నరేంద్రమోడీ

జడ్చర్లలో మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

జడ్చర్ల,జూన్ 13 ప్రభాతవార్త: భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ మూడోసారి ప్రధాన మంత్రిగా మూడవసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత పీఎంకిసాన్ సంక్షేమానికే మా ప్రాధాన్యం అని రైతుల పక్షపాతిగా మొదటి సంతకం ఫైలుపై సంతకం చేయడంపై బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బిజెపి పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి బాలకృష్ణ ఆధ్వర్యంలో గురువారం జడ్చర్ల మండలంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రధాన మంత్రి వెంట నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలుపుతూ మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బిజెపి తోనే అభివృద్ధిసాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంబి బాలకృష్ణ, బుక్కా నవీన్, మురళి, రాపోతుల శ్రీనివాస్‌గౌడ్, ఎడ్ల బాలవర్ధన్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు సామల నాగరాజు,ప్రధాన కార్యదర్శినడి మింటి శ్రీనివాసులు,ఎడ్దుల శేఖర్‌రెడ్డి,రాంచంద్రయ్య, ఆకుల ప్రవీణ్, అమర్ నాథ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జగదీష్, క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు

వెల్టూరు కాంప్లెక్స్ జిహెచ్ఎంగా వేదవతి

ఉప్పునుంతల,జూన్ 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని వెల్టూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ జిహెచ్ఎంగా వేదవతి గురువారం బాధ్యతలను చేపట్టారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల పదోన్నతులలో భాగంగా వంగూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగాపూర్‌లో స్కూల్ అసిస్టెంట్ తెలుగు విధులు నిర్వహిస్తున్న ఆమె పదోన్నతిపై వెల్టూరు ఉన్నత పాఠశాలకు వచ్చారు. అదే విధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతలలో గణితశాస్త్ర స్కూల్ అసిస్టెంట్లు లక్ష్మారావు, హనుమంత్‌రెడ్డిలకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి లభించింది. మండల పరిధిలోని పెనిమిళ్ల ఉన్నత పాఠశాల జిహెచ్ఎంగా నరసింహారావుకు పదోన్నతి లభించింది. సుదీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులు భర్తీ కావడంతో విద్యాబోధనకు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగనున్నాయి. ఈ మండలంలో పనిచేస్తూ పదోన్నతి పొందిన ఇతర ప్రాంతాల నుంచి ఈ మండలానికి పదోన్నతిపై వచ్చిన జిహెచ్ఎంలకు జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి,

జిహెచ్ఎంసి ఉద్యోగుల్లో బదిలీల టెన్షన్ ..!

- పలు విభాగాల్లో ఏళ్ల తరబడి తిష్ట
- పెరిగిపోతున్న అవినీతి..కదిలించలేని పరిస్థితి
- బదిలీ చేసినా మళ్లీ ఆ స్థానాలకే వచ్చి విధులు
- మూడేళ్లు దాటినవారిపై ఉన్నతాధికారుల ఫోకస్
- మరికొద్ది రోజుల్లోనే మార్పులు జరిగే అవకాశం

హైదరాబాద్, జూన్ 13 ప్రభాతవార్త : జిహెచ్ఎంసిలో బదిలీల టెన్షన్ ఉద్యోగులకు పట్టుకుంది. ఏళ్లతరబడి తాము అనుకున్న స్థానాల్లోనే ఉంటూ ఆడిందే ఆట..పాడిందే పాటగా సాగించిన పలువురు ఉద్యోగులు తమ స్థానచలనం తప్పదని టెన్షన్ పడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చి తర్వాత ఆపార్టీ నేతల అండదండలతో వివిధ ప్రాధాన్యత శాఖల్లోకి వచ్చి ఉద్యోగం చేస్తున్న వారు తమ పరిస్థితి ఏంటోనని చర్చించుకుంటున్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపల్ ఈశాఖలో మార్పులుతేవాలని నిర్ణయించారు. ఈనేపథ్యంలో మూడేళ్లకుపైగా ఒకేచోట పనిచేసే ఉద్యోగులపై ఫోకస్ పెట్టారు. జోనల్ స్థాయినుంచి కిందిస్థాయి వరకు ఉద్యోగుల దాకా వివరాలు సిద్దంగా ఉంచారు. అయితే కమిషనర్ రోనాల్డ్‌రోస్ రెండు వారాల పాటు సెలవులపై వెల్లడంతో అది పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తుంది. ప్రధానంగా అవినీతి ఆరోపణలు, డ్యూటీలు సరిగా చేయనివారు, ప్రజలు అందుబాటులో లేకుండా ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై వేటు పడనున్నట్లు తెలుస్తుంది. ఇటీవల కొన్ని శాఖల్లో జరుగున్న అవినీతిపై విజిలెన్స్ విచారణ సైతం చేయించారు. ఆరోపణలు వస్తున్న మరి కొన్ని డిపార్ట్‌మెంట్‌లపై విజిలెన్స్ విచారణ చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

కమిషనర్లు వస్తుంటారు పోతుంటారు..మేము లోకల్

హైదరాబాద్ మహానగర పాలక సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులు సంవత్సరాల తరబడి పాతుకుపోతున్నారు. వారిని ఆ స్థానాల నుంచి కదిలించడం కష్టతరంగా మారింది. కమిషనర్లు వస్తుంటారు...పోతుంటారు కానీ మమ్మల్ని ఇక్కడ నుంచి కదిలించే వారు లేరు అన్న ధీమా ఆయా అధికారుల్లో కనిపిస్తుంది. కొందరు అధికారులు అపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకుని వచ్చి విధుల్లో చేరి ఆతర్వాత రిటైర్‌మెంట్ వరకు ఇక్కడే ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నారంటే పరిస్థితి ఏవిధంగాఉందో అర్థమవుతుంది. దీంతో అలాంటి శాఖల్లో అవినీతి విచ ్చల విడిగా పెరిగిపోయిందన్న ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి.

బదిలీ అయినా .. పలుకుబడితో మళ్లీ అక్కడికే...

ముఖ్యంగా సంస్థలో సర్కిల్ కార్యాలయం మొదలు ప్రధాన కార్యాలయం వరకు చాలా మంది ఉద్యోగులు సంవత్సరాల తరబడి పాతుకుపోయి విధులు నిర్వహిస్తున్నారు. సాధారణ బదిలీలు మొదలుకుని పదోన్నతులు వచ్చినప్పటికి బదిలీ అవ్వడం, తమ పలుకుబడి ఉపయోగించి రెండు మూడు నెలల్లో తిరిగి రావడం సాధాణం అయింది.

ఒకవేళ బదిలీ అనివార్యమైతే పక్కనే ఉన్న సర్కిల్‌కు వెళ్తున్నారు. ఉదాహరణకు ఉప్పల్ సర్కిల్ నుంచి ఎల్‌బినగర్‌గానీ, సికింద్రాబాద్‌కు వెళ్తున్నారు. కాప్రా సర్కిల్ నుంచి బదిలీ చేస్తే మల్కాజిగిరి సర్కిల్, అల్వాల్ నుంచి బదిలీ చేస్తే సికింద్రాబాద్ సర్కిల్‌కు వెళ్తూ, తిరిగి రెండు మూడు నెలలోపే పైరవీలు చేసుకుని అదే స్థానాలకు చేరుతున్నారు. అలాగే పాతబస్తీలో విధులు నిర్వహించే అధికారులల్లో చాలా మందికి బదిలీ ప్రక్రియ అంటే ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారుతుందన్న వాదన వినిపిస్తుంది. ముఖ్యంగా టౌన్‌ప్లానింగ్, పారిశుద్ధ్యంతో పాటు పలు శాఖల్లో

నగరంలో దంచి కొట్టిన వర్షం

పలుచోట్ల ట్రాఫిక్ జామ్

హైదరాబాద్, జూన్ 13 ప్రభాతవార్త : నగరంలో వర్షం దంచి కొట్టింది. గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎండతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆపై వర్షం పడటంతో ప్రజలు ఉపశమనం పొందారు. ఏకదాటిగా కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీటమునగగా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి. హయత్‌నగర్, వనస్థలిపురం, ఎల్బీనగర్, నాగోల్, చైతన్యపురి, గడ్డిఅన్నారం, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్,సైదాబాద్, సంతోష్‌నగర్, బిఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, హైకోర్టు, పాతబస్తీ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో రహదారులపైకి వరదనీరు చేరింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.వనస్థలిపురంలో జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరింది. చింతల్‌కుంట వద్ద వర్షపు నీరు చేరి చెరువును తలపించింది. పనామా-ఎల్బీనగర్ మధ్య వాహనాలు స్తంభించిపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షంతో రోడ్లపై వాహనదారులు అవస్థలు పడ్డారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిహెచ్ఎంసి విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.

యుపిఎస్‌సి పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్,జూన్ 13,ప్రభాతవార్త: ఈ నెల 16 ఆదివారం నిర్వహించే యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ ప్రిమిలినరీ పరీక్షను సాఫీగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ మేరకు గురువారం నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్స్‌లోగల సరోజిని నాయుడు వనితా మహావిద్యాలయంలోని సమావేశమందిరంలో యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షణ నిర్వహణపై సూపర్‌వైజర్లు, రూట్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్సీ ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంతంగా, జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 99 పరీక్షా కేంద్రాల్లో 45,153 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. జూన్ 16న ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4.30 వరకు పేపర్ 2 పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో రెండు పేపర్లకు పరీక్షా సమయం కంటే 30 నిమిషాల ముందే సెంటర్లలోకి చేరుకోవాలన్నారు. అలాగే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తేవడానికి వీల్లేదని, అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి సెంటర్లకు పంపడం జరుగుతుందన్నారు. అలాగే పరిశుభ్రమైన టాయిలెట్స్, తాగునీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి యూపిఎస్సీ పరీక్ష నిర్వాహణపై పవరపాయింట్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, యుపిఎస్సీ డిప్యూటీ సెక్రటరీ శైలేష్ గౌతమ్, అశోక్‌జోషి, ఆర్డీవోలు మహిపాల్, దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

బాలిక ఆత్మహత్య..

పేట్ బషీరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త : ఒక మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం కందులూరు గ్రామానికి చెందిన కంభం శివ నాగరాజు దూలపల్లిలోని రామచంద్ర నిలయంలో నివాసం ఉంటూ మేస్త్రీగా పని చేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమార్తె భవ్యశ్రీ మైనర్ ఇటీవల పదవ తరగతి సొంత ఊళ్లో పూర్తి చేసి తల్లిదండ్రుల వద్దకు పది రోజుల క్రితమే వచ్చింది. గురువారం మధ్యాహ్నం సుమారు 2గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు శ్రీభవ్య మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

కిషన్‌రెడ్డిని అభినందించిన బిజెపి నేతలు

యూసుఫ్‌గూడ, జూన్ 13, ప్రభాతవార్త : బొగ్గుగనుల శాఖమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కిషన్‌రెడ్డిని డిల్లీలోని వారి కార్యాలయంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపి అధికార ప్రతినిధి కొలన్ సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జూబ్లిహిల్స్ నియోవర్గంలోని బీజేపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే లంకల దీపక్‌రెడ్డి మాజీ కార్పోరేటర్ కిలారి మనోహర్ తదితరులు కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కిషన్‌రెడ్డికి అభినందనలు తెలుపుతున్న హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజేపి అధికార ప్రతినిధి కొలన్ సత్యనారాయణ

విద్యారంగంపై సిఎం ప్రత్యేక శ్రద్ధ : ప్రొ. కోదండరామ్

పంజాగుట్ట జూన్ 13 (ప్రభాతవార్త) : విద్య పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని టీజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. పంజగుట్ట ఎర్రమంజిల్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల భవనం తరలింపు విషయమై పూర్వ విద్యార్థులు, స్థానికులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో పాఠశాల భవన సముదాయానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలసి స్థానికులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఎర్రమంజిల్‌లోని ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రభుత్వం నిమ్స్ ఆసుపత్రి, నూతన భవనాలు నిర్మించడానికి కేటాయించిన నేపథ్యంలో పాఠశాలకు అక్కడే మరోస్థలాన్ని కేటాయించడం జరిగింది. అయితే కేటాయించినస్థలంలో నిర్మాణం మొదలు పెట్టకపోవడంతోపాటు ప్రస్తుతం ఉన్న పాఠశాలకు రావడానికి విద్యార్థులకు దారిలేకపోవడంతో నిమ్స్ ఆసుపత్రి నుండి విద్యార్థులు రాకపోకలు సాగించాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై స్థానిక అసోసియేషన్ నాయకులు ప్రొ కోదండరామ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి గురువారం స్కూల్ ప్రాంతాన్ని సందర్శించి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేందర్ మాట్లాడుతూ నిమ్స్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వం ఈ స్థలాన్ని ఆసుపత్రికి కేటా యించడం జరిగిందని తెలిపారు. ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వడంజరిగిందని అక్కడ వెంటనే పనులు ప్రారంభమయ్యే విధంగా చూస్తామన్నారు. అక్కడ నుండే ఆర్ అండ్ బి ఈఎన్‌సీ గపతిరెడ్డి, నిమ్స్ డైరక్టర్ బీరప్పలను పిలిపించుకుని సమస్య వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నూతన పాఠశాల భవన శంఖుస్థాపన వారం రోజుల్లో మొదలు పెట్టాలని, శంఖుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. దసరా నాటికి భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అప్పటి వరకు విద్యార్థుల రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అరుణ్ కుమార్, కళ్యాణ్, సుధాకర్, అంజాద్, జగన్ తదితరులు పాల్గొన్నారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ప్రొ కోదండరామ్, ఎమ్మెల్యే నాగేందర్‌లకు స్థానికులు, పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతగా వ్యవహరిస్తాం

కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 13, ప్రభాతవార్త ప్రజాసమస్యల పరిష్కారంలో అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జీ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు, అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాషఅభినవ్‌ని గురువారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నాలాలు డ్రైన్లు పొంగి పొర్లుతున్నాయని వాటికి సైడ్ వాల్స్ దానిపైన స్లాబ్ వేయడం నాలాల్లో పూడిక తీయడం వంటి పనులపై బండి రమేష్ కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో స్థానిక సంక్షేమ సంఘాలు ప్రభుత్వ అధికారులకు సహకరించాలని జోనల్ కమిషనర్ నాయకులకు సూచించారు. వీటితోపాటు నియోజక వర్గంలో కూరగాయల మార్కెట్లు ఏర్పాటు, చెత్త తరలింపు, పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అధిక నిధులు అవసరమైనపక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి తాము సమకూర్చగలమని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండండి

అల్వాల్, జూన్ 13 ప్రభాతవార్త: వర్షాకాలంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కోరారు. గురువారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని కొత్తబస్తీ, జనప్రియ తదితర లోతట్టు ప్రాంతాలలోని నాలాలను కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులుతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. నాలాలు పూడికతీత పనులను సత్వరం చేపట్టాలని ఆదేశించారు. వేసవి కాలంలోనే పూర్తి స్థాయిలో నాలాలు పనులు చేపట్టి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. అసంపూర్తిగా పనులు జరిగిన నేపథ్యంలో చిన్నపాటి వర్షానికే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేశాఖ ఎడిఇ రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

స్టేషనరీ కొనుగోళ్లలో జాగ్రత్తలు తప్పనిసరి..!

- పరిశీలించి కొంటేనే మన్నికైన వస్తువులు లభ్యం
- తల్లిదండ్రులు, విద్యార్థులతో కిక్కిరిసిపోతున్న దుకాణాలు
- అధిక ధరలతో దోపిడీచేస్తున్న స్టేషనరీ వ్యాపారులు

హైదరాబాద్, జూన్ 13,ప్రభాతవార్త: వేసవి సెలవులను ముగించుకుని విద్యార్థులు తిరిగి పాఠశాలలకు వెళ్తున్నారు. వారికి పుస్తకాలు నోట్ బుక్‌లు, బ్యాగ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు కొనడంలో తల్లిదండ్రులు నిమగ్నమైపోయారు. దీంతో నగరంలోని వివిధ స్టేషనరీ షాపులు విద్యార్థులు, తల్లిదండ్రులతో కిక్కిరిసిపోతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగానే ఇస్తున్నా..ప్రైవేట్ పాఠశాలల్లో కొనుక్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే అధిక ఫీజులతో బేజారవుతున్న తల్లిదండ్రులకు పుస్తకాల కొనుగోలు అదనపు భారం అవుతోంది. చాలా ప్రైవేట్ పాఠశాలలు ముందే ఆయా కంపెనీల వారితో మాట్లాడుకుని భారీ మొత్తంలో స్కూళ్లకే నోట్ బుక్స్ తెప్పించుకొని విద్యార్థులకు అధిక ధరలకు అమ్ముతున్నారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలైతే సొంతంగా పుస్తకాలను ముద్రించి ధరను కూడా వారే నిర్ణయించి విద్యార్థుల నుండి అందినకాడికి దోచుకుంటున్నారు. ఈ దోపిడీ ఇలాఉంటే స్టేషనరీ నిర్వాహకులు విద్యార్థులను, తల్లిదండ్రులను నిలువునా దోచేస్తున్నారు. ఈమేరకు తూనికలు కొలతల అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో స్టేషనరీ, గిఫ్ట్ షాపుల్లో విస్తృతదాడులు నిర్వహించారు. పుస్తకాల అమ్మకాల్లో కొందరు వ్యాపారులు భారీగా మోసం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రత్యేకించి పుస్తకాలపై ఎమ్మార్పీ ధరలు ముద్రించకపోవడం, తయారీ దారుడి చిరునామా లేకపోవడం వంటివి అధికారులు తనిఖీల్లో బయటపడ్డాయి. వ్యాపారులు చెప్పినట్టుగా నిర్ణీత పేజీలు లేకపోవడం, పుస్తకం మందం తక్కువగా ఉండటం వంటివే కాకుండా ఎంఆర్‌పీ ముద్రించకుండా ధరలు వారే నిర్ణయించి అమ్ముతున్నారు. ఇక గిఫ్ట్ ఆర్టికల్స్, పెన్నులు, పిల్లలకు అవసరమై వస్తువులు, నోట్‌పుస్తకాలు ఇతర వస్తువులపై ఎమ్మార్పీ ధరలు లేకుండా అమ్ముతున్న విషయం బయటపడటంతో ఆయా స్టేషనరీలను హెచ్చరించి నోటీసులు ఇచ్చారు

తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి...

వినియోగదారుల హక్కుల చట్టం-1986 ప్రకారం ప్రతి అమ్మకందారుడు అమ్మే వస్తువులకు సంబంధిచి ఎమ్మార్పీ, ఉత్పత్తిదారుడి చిరునామా ముద్రించాలి. అయితే స్టేషనరీ షాపుల్లో మాత్రం ఎలాంటి ఎమ్మార్పీ, చిరునామాలు లేకుండా వినియోగదారుల కళ్లుగప్పి అందినకాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికే అధిక ఫీజులతో బేజారవుతున్న తల్లిదండ్రులకు పుస్తకాల కొనుగోలు అదనపు భారంగా మారింది. షాపుల్లోనూ ప్రైవేట్ పబ్లిషర్ల పుస్తకాలు ఎక్కువ ధరకే అమ్ముతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎక్కడ తక్కువ ధరకు దొరుకుతాయో ముందుగానే కనుక్కోవాలి. హోల్‌సేల్ వ్యాపారుల వద్ద పుస్తకాలు కొనుగోలు చేస్తే తక్కువ ధరకు దొరకడంతో పాటు నాణ్యమైన పుస్తకాలు, నోట్‌బుక్‌లు దొరికే అవకాశం ఉంది. నోట్స్ కొనేటప్పుడు పేపర్ క్వాలిటీ, అట్టలు గట్టిగ ఉన్నాయా లేదా చూసుకోవాలి. అలాగే పెన్నులు,పెన్సిళ్లు సైతం తక్కువ ధరకే లభిస్తాయి. ఆమేరకు కొనుగోలు దారుడికి లాభం కలిగినట్టే.. నోట్ పుస్తకాలన్నీ ఒకేసారి కాకుండా అర్థ సవత్సరానికి సరిపడకొని మిగతావి కొన్న నోట్స్ రాయడం పూర్తయిన తర్వాత కొనాలి. ఒకేసారి నోట్ ్సబుక్ కొటే విద్యార్థి వాటిని వృథా చేసే ఆస్కారం ఉంటుంది.

అంతేకాకుండా వాటిని స్కూళ్లనో.. లేక ఇంట్లోనో పోగొట్టే అవకాశం ఉంటుంది. అలాగే బ్యాగుల కొనుగోలు విషయంలోనూ తల్లిదండ్రులు వాటి నాణ్యతను, మన్నికను తప్పక దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు సౌకర్యంగా ఉన్న బ్యాగులనే కొనాలి. వాటిలో కంపాక్స్ బాక్స్, టిఫిన్ బాక్స్ వంటివి పెట్టుకోవడానికి అనువుగా ఉన్నవాటిని ఎంపిక చేసుకోవాలి. ఇక పెన్నుల పెన్సిళ్లు కొనడంలో జాగ్రత పాటించాలి. ఒకేసారి ప్యాకెట్‌కంటే ఎక్కువ కొనొద్దు అలాకొంటే విద్యార్థులు వాటిని పోగొట్టే అవకాశం ఉంటుంది. ఇక స్కూల్‌డ్రెస్‌లు,షూస్ వంటి వాటి కొనుళ్లపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఒకసారి కొంటే సవంత్సరం అంతా వినియోగిస్తారు కాబట్టిమన్నికైన, చూసేందుకు బాగా ఉన్నవాటినే కొనాలి. రేటు విషయంలో మనంకొనుగోలు చేసే వస్తువుల ధరలు పలు దుకాణాల్లో వాకబు చేయడంద్వారా తక్కువ దొరకడంతో పాటు నాణ్యమైన వస్తువులు దొరికే అవకాశం ఉంది. ఇలా ప్రతి తల్లిదండ్రులు తగిన జాగ్రత్తతో వస్తువులను ఎంపిక చేసుకుంటే ప్రతి పైసా వృథా కాకుండా ఉంటుంది.

తెలుగుభాషలో అత్యుత్తమ ప్రతిభకు

అమృతవల్లికి అంతర్జాతీయ అవార్డు

నాంపల్లి, జూన్ 13 ప్రభాతవార్త : ప్రతీయేట వివిధ దేశాలకు చెందిన ప్రతిభావంతులను గుర్తించి అంతర్జాతీయ పురస్కారంతో సత్కరిస్తున్న మలేషియాకు చెందిన యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్ అండ్ కల్చరల్ సంస్థ ఆ పురస్కారానికి ఈ సంవత్సరానికిగానూ ఎ.వి.ఎస్.డి.అమృతవల్లిని ఎంపిక చేసినట్లు తెలంగాణ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన మన సంస్కృతి పరీక్షా సంచాలకుడు డా. అనిల్‌కుమార్ దివేది గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ సంస్థ రాష్ట్రస్థాయిలో తెలుగు ప్రతిభా పరీక్షలో నిర్వహించిన పరీక్షల్లో వరుసగా 6సార్లు విజేతగా నిలవడంతోపాటు సీబీఎస్ఈ పదో తరగతిలో 99శాతం మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. జూన్ 17న మలేషియాలోని కౌలాలమ్‌పూర్‌లో జరుగనున్న అంతర్జాతీయ పురస్కారాల ప్రదానోత్సవంలో అక్కడి ప్రముఖ అతిథుల చేతులమీదుగా అమృతవల్లికి అంతర్జాతీయ పురస్కారం అందజేస్తారని తెలిపారు. భారతదేశం నుండి ఈమె ఎంపికపట్ల చిన్నారి తల్లిదండ్రులతోపాటు పాఠశాల డైరెక్టర్ విజయ్‌ప్రకాష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తపరిచారు.

కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మర్రి అభినందనలు..

బేగంపేట జూన్ 13,ప్రభాతవార్త : కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన జి.కిషన్‌రెడ్డి బండి సంజయ్‌కుమార్‌లు గురువారం ఢిల్లీలోని తమ తమ కార్యాలయాల్లో పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో బీజేపీ శ్రేణులు తరలివెళ్లి వారిరువురికి అభినందనలు తెలియజేసారు. మాజీ ఎన్‌డీఎమ్‌ఏ ఉపాధ్యక్షులు మర్రి శశిధరరెడ్డి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లనుకల్సి శుభాకాంక్షలు తెలియజేసారు.

వర్షం నీరు నిలవకుండా ముందస్తు జాగ్రత్తలు

సికింద్రాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్

బేగంపేట జూన్ 13, ప్రభాతవార్త : సికింద్రాబాద్ పరిధిలో వర్షపు నీరు నిల్చి ఉండే 17 పాయింట్లను గుర్తించి ఆయా ప్రాంతాలను గురువారం సంద ర్శించి ఆయా ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వకుండా ఉండేలా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి నట్లు సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ రవి కిరణ్ తెలియజేసారు.సికింద్రాబాద్ జోన్‌పరిధిలో వర్షపునీరు నిల్చి ఉండే ప్రాంతాల్లో వర్షం రాకముందే తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. ట్రాఫిక్ పోలీసులతో కల్సి 17 ప్రాంతాలను పరిశీలించామన్నారు. వారి సిబ్బందికి అవగాహన కల్పించామన్నారు. ఎక్కడ నీరు నిలిచినా, చెట్ల కొమ్మలు రోడ్లపై ఉన్నా వాటిని వెంటనే తొలగించడం జరుగుతుందని, ఒక వేళ తమ దృష్టికి రాని సమస్యలు ఏమైనా ఉంటే ప్రజలు స్వచ్ఛందంగా అధికారుల దృష్టికి తీసుకు వస్తే వెంటనే వాటిని తొలగించి సమస్యను పరిష్కరిస్తామని ప్రజలు వర్షం కురుస్తున్న సమయంలో అప్రమత్తంగా ఉంటూ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ,జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోలు రూం 040 2111111 నెంబరుకు సమాచారం ఇవ్వాలని జోనల్ కమీషనర్ రవి కిరణ్ తెలియజేసారు.

ప్రభుత్వ ఉద్యోగికి రూ.1లక్ష టోకరా

అశ్లీల వీడియోలు, వేధింపు సందేశాల పేరుతో మోసం

హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త: అశ్లీల వీడియోలు, వేధింపు సందేశాలు పంపినందుకుగానూ కేసు నమోదు చేశామంటూ ప్రభుత్వ ఉద్యోగి నుంచి సైబర్ నేరస్థులు రూ.1లక్ష కాజేసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. నగర సైబర్ సెక్యూరిటీ పోలీసుల వివరాల ప్రకారం, హైదరాబాద్‌కు చెందిన ప్రభుత్వ ఉద్యోగి(38)కి తొలుత టెలికామ్ డిపార్ట్‌మెంట్ పేరుతో ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్ళు, అతడి ఫోన్ నెంబరుని బ్లాక్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అతడి పేరు మీద ముంబైకు చెందిన 17 మంది నుంచి అశ్లీలమైన పోర్న్ వీడియోలు, వేదింపు సందేశాలు పంపుతున్నట్లు ఫిర్యాదులందాయనీ తెలిపారు. కాగా, తాను అటువంటివేవీ పంపలేదని బాధితుడు చెప్పగా, నేరానికి ఉపయోగించిన ఫోన్ నెంబర్ బాధితుడి పేరుమీదే ఉందని, తాము చర్యలు తీసుకున్నట్లు అపరిచిన వ్యక్తులు ఫోన్లో తెలిపారు. అనంతరం బాధితుడికి ముంబై సైబర్ క్రైమ్ పేరుతో నకిలీ వాట్‌సాప్ వీడియో కాల్ వచ్చింది. అతడి పేరు మీద నమోదైన ఫిర్యాదునీ, ఎఫ్ఐఆర్ కాపీనీ వాట్‌సాప్ ద్వారా పంపించారు సైబర్ నేరగాళ్ళు.